# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 15 జూన్, 2024 | పేజీలు : 05


## డఫోడిల్ పాఠశాల కరస్పాడెంట్‌కు సన్మానం

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని డఫోడిల్స్ ఉన్నత పాఠశాల పాఠశాల వ్యవస్థాపాకులు స్వర్గీయ శంకుల నాయర్ ( అరుణ మేడం ) జ్ఞాపకార్థం గత పది సంవత్సరాల నుండి పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ రక్తదాన శిబిరాలు నిర్వహించి కొన్ని వందల మందికి రక్తదాతగా నిలుస్తున్నారని , దీనికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి శుక్రవారం రాజ్‌భవన్‌లో అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా చింతల నరేందర్‌ను గవర్నర్ రాధాకృష్ణన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజ నర్సింహాలు సన్మానించారు.



### హన్మకొండ బ్లడ్ సెంటర్‌కు

# రాష్ట్రంలో ద్వితీయ స్థానం




**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** హన్మకొండ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్‌కు రాష్ట్రంలో ద్వితీయ స్థానం అవార్డు లబించింది. జూన్ 14 ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో శుక్రవారం రాజ్ భవన్ సంస్కృతి కమ్యూనిటి హాల్‌లో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని రక్తదతలను అభినందించి ఉత్తమ రక్తదాతలుగా ఎంపికైన హన్మకొండకు చెందిన పలువురిని అభినందించి అవార్డులు అందజేశారు. హన్మకొండ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్‌కు రాష్ట్రంలో ద్వితీయ స్థానం అవార్డును రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు అందుకున్నారు. అలాగే రక్తదన శిభిరాల నిర్వహణకు సహకరించిన వాకర్స్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ చీఫ్ కోఆర్డినేటర్ దేశిని లక్ష్మి నారాయణ, వాగ్దేవి కళాశాలల డైరెక్టర్ సిహెచ్ వాహినీ దేవి, కిట్స్ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ సతీష్ చంద్ర, నర్సంపేట డపోడియల్ హైస్కూల్ నరేందర్,స్వచ్చంద సంస్థల నుండి ఆకవరం శ్రీనివాస్, ఎక్కువసార్లు రక్తదానం చేసిన రక్తదాతలు టి. విష్ణువర్ధన్, కన్నెరాజు అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ కార్యదర్శి బుర్ర వెంకటేశం, రెడ్ క్రాస్ సొసైటి చైర్మన్ అజయ్ మిశ్ర,హెల్త్, మెడికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జెడ్ చోంగ్తూ, కమిషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నట్లు రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు తెలిపారు.

### మోరంచవాగు

# పూడికతీత పనులు చేపట్టాలి



**పంటలు వరద ముంపుకు గురికాకుండా చర్యలు చేపట్టాలి**

**కలెక్టర్, ఎమ్మెల్యే జిఎస్ఆర్**

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** మోరంచవాగు పరిసరాలలో సాగవుతున్న పంటలు వరద ముంపుకు గురికాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం జెన్కో సిఈ, సింగరేణి అధికారులతో కలిసి గణపురం మండల పరిధిలోని దుబ్బపల్లి శివారు మోరంచవాగు పరిసరాలు ముంపుకు గురయ్యే పొలాలను జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా తో కలిసి ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం జులై నెలలో వచ్చిన భారీ వర్షాలు కారణంగా మోరంచపల్లి గ్రామం మునిగిపోయి, భారీ నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ సంవత్సరం అలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా జెన్కో అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. జెన్కో యాష్ పాండ్ దగ్గర నిర్మించిన కాలువను వెడల్పు చేయాలని, దానికి సంబందించిన పనులకు మంజూరు ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందన్నారు. వారం రోజులలోగా పనులు ప్రారంభించా లని కలెక్టర్, ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



**ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధిః** రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని జిల్లా కలెక్టర్ వల్లూరు అన్నారు. ప్రొఫెసర్ జయశంకఙర్ బడిబాట కార్యక్రమంలో బాగంగా శుక్రవారం కంది మండలం కంది, కాశీపూర్ చెర్లగూడెం, గ్రామంలోని మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాల ప్రాథమిక పాఠశాలల్లో సామూహిక అక్షరాబ్యాస కార్యక్రమంలో పాల్గొని చిన్నారులతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ,నోట్ బుక్స్ ,స్కూల్ యూనిసార్మ్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నిపుణులైన ఉపాధ్యాయులతో చక్కటి ప్రణాళికతో విద్యార్థులకు అర్థమయ్యే రితిలో బోదన చేయడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. తల్లి దండ్రులు తప్పని సరిగా పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలకే బడికి పంపించాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయడం ద్వారా నాణ్యమైనవిద్యను అందించేందుకు ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. పాఠశాలల్లో పనులతో పాటు విద్యార్థులకు యూనిఫార్మ్స్ ను మహిళా సంఘాల ద్వారా కుట్టించి ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే పాఠశాల పనులలో ఆందర్ని భాగస్వామ్యం చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో బోదన జరుగుతున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని కోరారు. బడిబాట కార్యక్రమాల ద్వారా పాఠశాలో కల్పించిన వసతులు నాణ్యమైన విద్యా భోదన గురించి తల్లిదండ్రులకు వివరిస్తూ తరగతి గదులలో విద్యార్థు సంఖ్యను పెంచాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు తరుచూ తల్లిదండ్రులతో సమావేశమై విద్యార్థులకు అందిస్తున్న భోధన విద్యార్థులు కనబరుస్తున్న ప్రతిభను వివరించాలని తెలిపారు. పిల్లలు బడికి ఎక్కువ రోజులు సెలవులు పెట్టి బడికి సెలవులు పెడితే చదువుపై శ్రద్ధ తగ్గుతుందని పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని అన్నారు. పిల్లలకు అన్నిటి కంటి ముఖ్యమైనది చదువేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తహసీల్దార్ విజయలక్ష్మి ఉపాధ్యాయురాలు సద్గుణ ఎంఈఓ వెంకటనర్సింలు సిఎమ్ఓ వెంకటేశం, మండల నోడల్ అధికారి జోగప్ప అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఉపాధ్యాయులు సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్‌టిసి ఎంప్లాయీస్

# యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాపక్షం/మహబూబాద్ ప్రతినిధి:** జెండా ఎగరవేసిన ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ సలహాదారు బి. విజయ సారధి.... నేడు ఏఐటీయూసీ అనుబంధ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం స్థానిక ఆర్టీసీ డిపో ముందు ఘనంగా నిర్వహించడం జరిగింది జెండాను యూనియన్ గౌరవ సలహాదారు బి.విజయ సారధి ఎగురవేశారు. ఈ సందర్భంగా బి విజయ సారథి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల కోసం పోరాడుతామని పిలుపునిచ్చారు. నాటి కెసిఆర్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల హక్కులను కాలరాయాలను చూస్తే పెద్దఎత్తున ఆందోళన నిర్వహించి హక్కులను సాధించుకున్న చరిత్ర ఆర్టీసీ కార్మికుల దే అన్నారు ఎంతో మంది ఆర్టీసీ కార్మికులు ఉద్యమంలో మరణించారన్నారు. వారి త్యాగాలతో హక్కులను సాధించుకొని మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో కార్మికులను ఇబ్బందులు పెట్టిన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపిన చరిత్ర కార్మికులతో పాటు ప్రజలందరిది అని పిలుపునిచ్చారు. ఆర్టీసీ కార్మికులకు ఏ సమస్య వచ్చినా ఏఐటియుసి అండగా ఉండి వారిని కాపాడుకున్న చరిత్ర ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి,, ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి రఫిక్ పాషా, నర్సయ్య, రావు, సారయ్య, పూల్ సింగ్, జమీల్, మాధవ రావు,ఎస్ n రావు, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.



# పంట కాలువల అక్రమార్కులపై చర్యలేవి



**ప్రజాపక్షంగార్ల :** గార్ల మండల పరిదిలో వేల ఎకరాల నేల ను తడిపే పంట కాలువలను కోందరు వ్యక్తులు ఆక్రమించి ధ్వంసం చేశారని స్ధానిక తమసీల్దార్ కు మోర పెట్టుకుని రెండు నెలలు గడుస్తునా దానిపై చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తునారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి కొన్ని రోజులలో మండల వ్యాప్తంగా వ్యవసాయ పనులు ప్రారంభం కానున్న నేపద్యంలో గార్ల పెద్ద చెరువు నుండి సంగళ్ళ తూము, మైసు తూము,లే కాకుండా గార్ల పెద్దచేరువు నుండి వేల ఏకరాలకు నీరందించే పంట కాలువలు పూర్తిగా ధ్వంసం కాబడ్డాయని, వాటిని పంటల సీజన్ నాటికి మరమ్మత్తులు చేయించాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.పంట కాలువల విసయం పై సంబందిత అధికారి ఏయి వంశీని వివరణ కోరగా అట్టి విషయం తమ దృషికి వచ్చిందని వెంటనే సంఘటణా స్ధలానికి వెళ్లి నిలిపివేయడం జరిగిందని తెలిపారు. పంట కాలువలకు చిన్న చిన్న పరమ్మత్తులు ఉంటే ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా వంద రోజుల పనులలో పెట్టి చేయించుకోవాలని,భారీ మోత్తంలో కాలువలు ధ్వసం అయితే ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి మరమ్మత్తులు చేపిస్తామని అన్నారు.

## మండలంలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/టేకుమట్లః** తహాసిల్దార్ కార్యలయంలో వెంటనే ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయాన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం లేక మండల ప్రజలు పక్క మండలాలు ఐన చిట్యాల,మొగుళ్ళపల్లి వెళ్లి నాన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఆధార్ లో పేరు మార్చడం కోరకు,పుట్టిన తేది దృవీకరణ కోరుకు,నూతన ఆధార్ కార్డు కోరకైన ప్రతిది పక్క మండలాలకు వెల్లి చేసుకోవాడం చాటా ఇబ్బందిగా ఉంటుందని మండలానికి ఆధార్ కేంద్రం మంజూరైన ఇప్పటివరకు ప్రారంభించడం లేదన్నారు.మండల కేంద్రంలో తక్షణమే ఆధార్ సెంటర్‌ను ప్రారంభించాలని ఆయాన అధికారులను కోరారు.మండలంలో ఉన్నా మీ సేవా కేంద్రాల యాజమానులు నిర్లక్ష్యంగా పని చేస్తున్నారని మీ సేవా కేంద్రాల చుట్టూ ప్రజలు తిరిగుతున్నారని మీ సేవా కేంద్రాలపై పై అధికారుల దృష్టి పెట్టి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. అన్నారు.జిల్లా కలెక్టర్ స్పందించి ఆధార్ కేంద్రం ను ఏర్పుటు చేయాలని ఆయాన కోరారు,

## రైతులకు పంట రుణాలను అందించాలి




**ప్రజాపక్షం/తొర్రూరుః** రైతులకు పంట ఋణాలను అందించాలని ఎఐకెఎస్ (రైతు సంఘం) తొర్రూరు మండల కార్యదర్శి కొత్త వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూరు మండల కేంద్రంలోని ఎస్‌బిఐ బ్యాంకు ముందు రైతు సంఘం ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని ఎస్‌బిఐ మేనేజర్‌కు అందించారు. అనంతరం వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామి పంట ఋణాలను మాఫి చేసి నూతన ఋణాలను వెంటనే అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఋతుపవనాల రాకతో రైతులు వ్యవసాయానికి సిద్దం అయ్యారని, ఎన్నికల సమయంలో ఋణ మాఫి ఇచ్చారని, ఇచ్చిన హామిని వెంటనే అమలు చేసి, రైతులకు నూతన ఋణాలను ఇచ్చినట్లయితే రైతులకు ఇబ్బందులు కలగవన్నారు. కొత్త ఋణాలు ఇవ్వాలంటే పాత ఋణాలు మాఫి అయితేనే ఇస్తామని బ్యాంకు అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందులు విక్రయించకుండా చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బొల్లం అశోక్, వెంకటేశ్వర్లు, రాపోలు వీరన్న, ధారావత్ యాకన్న, వెంకన్న, ప్రశాంత్, బొందయ్య, రాములు, ఎల్లయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఎర్రబెల్లి పార్టీ మార్పు విషయం అవాస్తవం



**ప్రజాపక్షం/తొర్రూరు రూరల్ :** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బిఆర్ఎస్ పార్టీ మారుతున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న విషయం అవాస్తవమని తొర్రూరు జెడ్పిటీసీ, మహబాదు జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ మంగలపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈసందర్భంగా జెడ్పిటీసీ మాట్లాడుతూ గత రెండు రోజులుగా సోషల్ మీడియా వేదికగా పాలకుర్తి మాజీ ఎంఎల్ఎ, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, ఆవిషయాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని ఆయన అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేని పక్షంలో అమలు కోసం ప్రజల పక్షాన పోరాటం చేస్తామని, అంతేగాని స్వార్థపూరిత రాజకీయాల కోసం పార్టీని మారాల్సిన అవసరం మా నాయకుడు దయాకర్‌రావు లేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పాలకుర్తి నియోజకవర్గ ప్రజల మద్యలో ఉండి పరిష్కరించే విధంగా కృషి చేసే నాయకుడని, రాజకీయ విలువలు కోల్పోయి పార్టీని మారే వ్యక్తి కాదన్నారు. తప్పుడు ప్రచారాన్ని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, దయన్న అభిమానులు తిప్పి కొట్టాలన్నారు

## పురుషోత్తం రెడ్డికి నివాళులు అర్పించిన సిపిఐ కార్యదర్శి



**ప్రజాపక్షం/మమబూబాద్ ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్య మంత్రి సలహాదారు మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి గారి సోదరుడు వేం పురుషోత్తం రెడ్డి గారి సంవత్సరీక కార్యక్రమం నేడు వరంగల్ లోని సిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరగగా నివాళులు అర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి, చిత్రంలో పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న లు ఉన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ కలిసిన రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్, మిత్రుడు రియాజ్ గారిని కలిసిన సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారథి, సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ చదువుతోనే జీవితం



**ప్రజాపక్షం, కమలాపూర్ః** బడిబాటలో భాగంగా ఎంపిపిఎస్ టాకీస్ ఏరియా కమలాపూర్ పాఠశాలలో నూతనంగా ఒకటవ తరగతిలో నమోదు కాబడిన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం పాఠశాల ఆవరణలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి అధ్యక్షురాలు, సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిడబ్ల్యాసి పవన్ కుమార్ మాట్లాడుతూ... సమాజంలో ప్రతి ఒక్కరికి విద్య ఎంతో అవసరమని, విద్యతోనే జీవితం ఆధారపడి ఉందన్నారు. పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన అన్ని మౌళిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఉన్న బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో నమోదు కావాలని, ఆ దిశగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి సభ్యులు, అధ్యక్షురాలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్‌పర్సన్ మంద కళ్యాణి, మంద కుమార్, అంగన్‌వాడీ టీచర్ పద్మకుమారి, పాల్గొన్నారు.

## చేగువేరా జయంతి వేడుకలు




**ప్రజాపక్షం/ నర్సంపేట :** ప్రపంచ దేశాల విప్లవకారుడు చేగువేరా జయంతి వేడుకలను నర్సంపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. చేగువేరా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దిడ్డి పార్థసారథి, ఏఐఎస్ఎఫ్ నాయకులు బానోత్ స్టాలిన్, బానోత్ గణేష్, శ్యామల సాయికృష్ణ, విద్యార్థులు తదితరు పాల్గొన్నారు.

## వర్షాలు పడాలని బొడ్రాయికి పూజలు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** వర్షాకాలంలో వరుణ దేవుడు కరుణించి వర్షాలు పడేటట్లు చూడాలని మండలంలోని తిమ్మంపేట గ్రామంలో మహిళలు వర్షాలు కురువాలని నీళ్ల బిందెలతో వచ్చి బొడ్రాయికి నీళ్లు పోశారు. పత్తి విత్తనాలు వేసి 15 రోజులు అవుతుండగా వర్షాలు లేక రైతులు అల్లాడుతున్నారని ఇప్పటికైనా వరుణ దేవుడు కరుణించి వర్షాలు పడేటట్లు చూడాలని గ్రామదేవతలను వేడుకున్నారు.

## తెంగాణలో టిడిపికి పూర్వవైభవం రావాలి



**ప్రజాపక్షం/గణపురం :** తెలంగాణలో తెలుగు దేశం పార్టీకి పూర్వవైభవం తీసుకువస్తామని టిడిపి జయశంకర్ భూపాలపల్లి జిల్లా బాధ్యులు మొక్కిరాల జనర్ధాన్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆంధ్ర ప్రదేశ్‌లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మండల కేంద్రంలో టిడిపి నాయకులు టపాసులు పేల్చి ఎన్టీఆర్ చిత్ర పటానికి క్షరాభిశేకం చేసి పూల మాలలు వేసి సంబురాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భ గంగా జనార్దన్ రావు మాట్లాడుతూ..ఏపి ప్రజలు జగన్ 5 సంవత్సరాల పాలనను ప్రజలు పాతాళంలో తొక్కి చంద్రబాబు నాయుడిని సిఎం చేశారని అన్నారు. అట్లాగే తెలంగాణ రాష్ట్రంలో మరి కొద్ది రోజుల్లో టిడిపి ని భలోపేతం చేసి పూర్వ వైభవాన్ని మల్లి తెస్తామని పేర్కోన్నారు.ఈ కార్యక్రమంలో మథని నియోజకవర్గ బాధ్యులు అందె బాస్కరాచారి,పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేష్,పార్లమెంట్ కార్యదర్శి మాచర్ల నాగేష్,రేగొండల అధ్యక్షులు గాజా శ్రీనివాస్,పిఎసిఎస్ వైస్ ప్రెసిడెంట్ సిరిగినేని బాబురావు,బట్టుపల్లి పాల్గుణ,జిల్లా నాయకులు మనోహర్ పార్టీ నాయకులు పాల్గోన్నారు.

## డాక్టర్ నాగేందర్‌కు ఆర్ఎంపి పిఎంపిల సంఘం పరామర్శ



**ప్రజాపక్షం/చిట్యాల:** మండలంలోని ఒడితల గ్రామానికి చెందిన పేరుగాంచిన గ్రామీణ వైద్యుడు డాక్టర్ మెర్గు నాగేందర్ తన సోదరుడు ఫోటో స్టూడియో మండల నాయకుడు మెరుగు మహేందర్‌లా మాతృమూర్తి మెరుగు పద్మ గత కొన్ని రోజుల క్రితం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించగా మండల, జిల్లాలోని ఆర్ఎంపి, పిఎంపి జిల్లా వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం, నాయకులు, పరామర్శించి నాగేందర్, మహేందర్ల మాతృమూర్తి ఐన పద్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. సంఘాల నాయకులు వారిని ఓదార్చి భుజం తట్టారు. ఆర్ఎంపి పిఎంపి జిల్లా కమిటీ సభ్యులు సూర వేణుగోపాలరావు, చిట్యాల మండలం అధ్యక్షులు కాసర్ల దేవేందర్, మెరుగు సంపత్, వేమునూరి సదానందం, బూర రాజు, కోడూరు సుధాకర్, ఆర్ఎంపి, పిఎంపి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

## ఎంపి కడియం కావ్యకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/రాయపర్తి :** ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ ఎంపీగా గెలుపొందిన కడియం కావ్య ను మండలంలోని బురహాన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ సూదుల దేవేందర్, బానోత్ మల్లేష్ గురువారం హనుమకొండలోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య గోవిందు నాయక్, గుంటుక సోమయ్య, బాలే రవి, తాల్లపల్లి సంతోష్, సుదూల నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ యాదమ్మ మృతి

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని మొరిపిరాల గ్రామ మాజీ సర్పంచ్ అనిరెడ్డి యాదమ్మ గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, రైతు రైతు బంధు మండల కొ ఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావు లు గురువారం వారి పార్థవ దేహానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, బ్రహ్మా రైతు కమిటీ అధ్యక్షులు పరుపల్లి సుధాకర్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ ఆశ్రఫ్ పాషా, చిలువేరు సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట్ గ్రామంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో చిన్నారుల చేత సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులుమంచి చదువు కావాలంటే అది కేవలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనే సాధ్యమవుతుందని వారు గుర్తు చేశారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చెన్న భీమ్లా నాయక్, సత్యనారాయణ, గ్రామస్తులు కుమార్ శోభా తదితరులున్నారు.

## గోహత్యలను నిషేధించాలి




**ప్రజాపక్షం/పాపన్నపేట:** గోవధ చట్టం ప్రకారం గోహత్యలను నిషేధించాలని బీజేవైఎం నాయకులు పాపన్నపేట ఎస్సై నరేష్ కు శుక్రవారం నాడు వినతి పత్రం అందజేశారు. బిజెవైఎం (భారతీయ జనతా యువ మో) జిల్లా శాఖ పిలుపుమేరకు మండల శాఖ తరుపున జంతువుల హత్య నిషేధ చట్టం ప్రకారం గోవధ నిషేదించాలని. పాపన్నపేట ఎస్సై ని కోరడం జరిగిందన్నారు. గోవులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. బిజెవైఎం మండల అధ్యక్షులు జగదీశ్వర్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శి భా నుకుమార్, బిజెవైఎం నాయకులు గోపాల్, భారత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ పంపిణి



**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని కస్తూర్బాగాంధి పాఠశాలలో శుక్రవారం పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు, యూనిఫామ్స్‌ల పంపిణీ కార్యక్రమం పాఠశాల స్పెషల్ఆఫీసర్ స్రవంతి ఆధ్వర్యంలో జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పిటిసి చాడ సరిత, జిల్లా జిఇసిఓ సునిత హాజరై పంపిణీ చేశారు ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, యూనిఫాంమ్స్ ఈవిధ్యాసంవత్సరంలో ముందుగానే వచ్చాయని విధ్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు కార్యక్రమంలో జడ్పిటిసి చాడ సరిత, జిఇసిఓ సునిత, పాఠశాల స్పెషల్ఆఫీసర్ స్రవంతి, పాఠశాల సిబ్బంది విధ్యార్థులు పాల్గొన్నారు.

## యువత రక్తదానానికి ముందుకు రావాలి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** రక్తదానం చేయడం అనేది ప్రాణదానంతో సమానమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐటి మాస్టర్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ లో నిర్వహించిన ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై, ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలు నిలుస్తాయని, అందుకు యువత స్వచ్చందంగా ముందుకు రావాలని అన్నారు. రక్తదానం చేయడం వల్ల అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని అపోహ ఉందని, రక్తదానంపై యువత గ్రామాలల్లో ప్రజలకు అవగాహన పెంచి రక్తదానం చేసేందుకు ప్రతీ ఒక్కరినీ ప్రోత్సహించాలని అన్నారు. సకాలంలో రక్తం అందక అనేక మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. జిల్లాలో రక్తం కొరత లేకుండా చూడాలని అన్నారు. స్వచ్చందంగా ముందుకు వచ్చిన రక్తదాతలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, సాంబమూర్తి, అప్పం కిషన్, స్థానిక కౌన్సిలర్లు, ఐటి మాస్టర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మరమ్మతులు చేసిన డ్రైవర్ మనసు మారట్లేదు

### బస్టాండ్‌లోకి రాత్రి వేళల్లో వెళ్ళని బస్సులు

### ఇబ్బందుల్లో ప్రయాణికులు

**ప్రజాపక్షం/నెక్కొండః** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలోకి ఆర్‌టిసి బస్సులు వెళ్ళకపోవడంతో అన్ని రాజకీయ పక్షాలు అభ్యుదయ సంఘాలు ఎన్నో పర్యాయాలు ప్రజా ప్రతినిధులకు, కలెక్టర్‌కు విన్నవించగా ఎట్టకేలకు ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి అన్ని అనుమతులు చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది అక్కడ ఒక కంట్రోలర్‌ను కూడా ఏర్పాటు చేశారు. అయితే విచిత్రం ఏంటంటే రాత్రి సమయంలో ఆర్‌టిసి డ్రైవర్లు తహసీల్దార్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం చుట్టు తిప్పుకొని వెళ్తున్నారే తప్పా బస్టాండ్‌లోకి డ్రైవర్లు బస్సులు తీసుకెళ్ళకపోవడంతో ప్రయాణికులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, తీవ్రమైన మనస్తాపానికి గురవుతున్నారు. ఎన్నో రకాల పోరాటాలు చేసి బస్టాండ్‌ను అభివృద్ధి చేయిస్తే డ్రైవర్లు దోమలు చీకటి అనే సాకు చెప్పి ఇలా నిర్లక్ష్యం చేయడం ఇబ్బందిగా ఉందని వారంటున్నారు. ఆనాడు ఉద్యమాలు చేసిన నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే తహసీల్దారు సెంటర్‌లో బస్సులు వెనుతిరిగే క్రమంలో ప్రజలు తీవ్రమైన ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. బస్సు కింద పడి ఎవరు మరణిస్తారోననే భయాందోళన నిత్యం ఆ కూడలిలో ప్రజలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు డ్రైవర్లకు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసి ప్రతి బస్సు బస్టాండ్‌లోకి వెళ్లెలా ఆదేశాలు ఇవ్వాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎంఎల్ఏలు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళి దేవస్థానాన్ని వేములవాడ ఎంఎల్‌సి ఆది శ్రీనివాస్, భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావులు శుక్రవారం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఎంఎల్ఏలకు ఆలయ ఈఓ శేషు భారతి, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించి అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ మహా మండపంలో ఎంఎల్ఏ సత్యనారాయణ రావు, ఆది శ్రీనివాసులకు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహుకరించి ప్రసాదంలో అందజేశారు. అనంతరం రీజినల్ ఈపిఎఫ్ కమిషనర్ అర్జున్ టుక్రల్, మహదాశివశం నిర్వహించి శేష వస్త్రం బహుకరించి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి సూర్య ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు ఉంటాయని మండల విద్యాశాఖ అధికారి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎంపియూపిఎస్ మదనపల్లి పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ములుగు మండల విద్యాశాఖ అధికారి, మదనపల్లి గ్రామ స్పెషల్ ఆఫీసర్ శ్యామల శ్రీనివాసులు, ఎంపిటిసి పోరిక విజయ్‌రామ్ నాయక్‌లు పాల్గొన్నారు. అతిధులచే పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ మమత, మాజీ సర్పంచ్ పోరిక రామ్‌కుమార్, మాజీ కోఆప్షన్ సభ్యులు త్రివేణి, ఉపాధ్యాయులు పాద్య శివరామ్, జక్కుల వెంకటస్వామి, పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్‌లో అక్షరాభ్యాసం



**ప్రజాపక్షం/గోవిందరావుపేటః** గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామంలో అభ్యుదయకాలనీ పిఎస్ గిరిజన కాలనీ అంగన్‌వాడీ సెంటర్‌లో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన ఎంపిపి సూడి శ్రీనివాస్‌రెడ్డి, జడ్పిహెచ్ఎస్ఎం శ్రీనివాస్, పిఎస్ హెచ్ఎం సమ్మిరెడ్డి, నర్సింగరావులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గిరిజన కాలనీ అంగన్‌వాడీ టీచర్ పద్మావతి అంగన్‌వాడీ టీచర్లు అందరూ పాల్గొని సామూహిక అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పస్రా ఫోర్ అంగన్‌వాడీ టీచర్ పద్మారాణి అభ్యుదయ కాలనీ పి సరిత, వడ్డెరగూడెం భాగ్యమ్మ, ముద్దులగూడెం పి రజిత, సునీత గిరిజన కాలనీ ఆయా రాధిక, ఆశా వర్కర్ సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పుతో భాషోపాధ్యాయులకు న్యాయం



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** తెలుగు, హిందీ, పిఈటి ఉపాధ్యాయుల పదోన్నతులకు వ్యతిరేకంగా వేసిన కేసును శుక్రవారం సుప్రీం కోర్టు కొట్టి వేయడంతో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పాణినికి మిఠాయిలు అందజేసి పండితులు తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్బంగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్రం జిల్లా ప్రధాన కార్యదర్శి జట్టి సుభాష్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో దశాబ్దాలుగా పండితులు చేస్తున్న పోరాటానికి న్యాయం జరిగిందన్నారు. ఈ విజయం ప్రతి భాష పండితుడి విజయంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిరెడ్డి, పాద్య రవి, మమత, శ్రీలక్ష్మి సునీత, సంధ్యారాణి, పాల్గొన్నారు.

## తహసీల్దారు కార్యాలయానికి మరమ్మతులు



**ప్రజాపక్షం/నెక్కొండః** నెక్కొండ మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయ మరమ్మత్తుల కోసం ఎస్‌డిఎఫ్ నుండి రూ.10లక్షలు 2023..24 ఆర్థిక సంవత్సర నిధులతో ప్రభుత్వం మరమ్మత్తుల కోసం మంజూరు చేసింది. దీనితో తహసీల్దారు కార్యాలయానికి మహర్దశ పట్టినట్లుగా అయ్యింది. తహసీల్దారు ఛాంబర్ ఏసితో అందులోనే రిజిస్ట్రేషన్ జరుగుతున్నందున అందులో కంప్యూటర్ పరికరాలు వాటి రక్షణకై తహసీల్దారు ఛాంబర్‌లో ఏసి ఏర్పాటు చేస్తున్నారు. దీనితో పాటు ప్రధాన గేటును మార్చి వేరే వాస్తు ప్రకారం ఏర్పాటు చేస్తూ కార్యాలయంలో నూతనంగా విద్యుత్ బోర్డులు అమర్చి, ప్రధాన గేట్ నుండి కార్యాలయం వరకు సిసి రోడ్డు ఏర్పాటు చేస్తూ సుందరంగా పంచాయతీ అధికారులు తీర్చిదిద్దుతున్నారు.

## ఓపెన్ అయిన సైట్.. ఉచిత కరెంట్‌కై దరఖాస్తులు

**ప్రజాపక్షోం/నెక్కొండః** తెలంగాణలో నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఉచిత కరెంట్‌కై ప్రజాపాలన ద్వారా దరఖాస్తులు స్వీకరించారు. ఉచిత విద్యుత్ మంజూరు ఇచ్చే సమయంలో దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ రావడంతో మెజారిటీ దరఖాస్తు దారులకు ఉచిత కరెంట్ వర్తించలేదు. అయితే ఎన్నికల అనంతరం ఎన్నికల కోడ్ ఎన్నికల సంఘం ఎత్తేయడంతో శుక్రవారం నాడు సైట్ ఓపెన్ కావడంతో దరఖాస్తుదారులు మండల పరిషత్ కార్యాలయంలో దరకాస్తు చేసుకున్నారు.

## వర్షాకాలంలో అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పని చేయాలి

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం:** వర్షాకాలంలో అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి మండల ప్రత్యేక అధికారి వసంతరావు అన్నారు. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో శుక్రవారం ఎంపీడీవో కుమార్ అధ్యక్షతన రానున్న సీజన్ వ్యాధులపై పొంచి ఉన్న వరద ముప్పుపై వరద సంసిద్ధత, వరద ముంపు నివారణకు చర్యలు, అభివృద్ధి పనులు. సీజన్ వ్యాధులపై తదితర అంశాలపై సంబంధిత అధికారులతో గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి మండల ప్రత్యేక అధికారి వసంతరావు, స్పెషల్ ఆఫీసర్ దామోదర రఘు స్వామి, ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ లు మాట్లాడుతూ, గత సంవత్సరం వరద ముప్పుకు గురైన కొండాయి గ్రామంలో ప్రాణ నష్టం జరిగింది. 8 మంది మృత్యువాత పడ్డారు. ఈ సంవత్సరం ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తుగా అప్రమత్తంగా ఉండి 2024 యాక్షన్ ప్లాన్ అనుగుణంగా ప్రమాదాలను ముందస్తుగా పసిగట్టి పనిచేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందన్నారు. గత సంవత్సరం వరదల కారణంగా 50 కరెంటు పోల్స్ వరకు నష్టపోవడం జరిగింది. వాటిని పునర్దించడం జరిగింది.

## బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి



**ప్రజాపక్షం, కమలాపూర్:** గాలివాన బీభత్సవానికి మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన మామిడాల రమ రమేష్ ఇంటిపై వేప చెట్టు కూలి ఇల్లు ధ్వంసమైంది. అదే విధంగా పలు గ్రామాలలో ఆస్తి నష్టం జరిగింది. కమలాపూర్ సింగిల్ విండో చైర్మన్ పేరాల సంపత్ రావు, ఎంపిపి తడక రాణి శ్రీకాంత్ బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గోపాల్, భగవాన్ రెడ్డి, శివరాజు, డైరెక్టర్ కుమార స్వామి కూలిన ఇంటిని పరిశీలించారు.

## చేనేత రంగాన్ని ఆదుకోవాలి

**ప్రజాపక్షం/జనగామటౌన్:** నేతన్నలకు పని కల్పించి చేనేత రంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని కార్యాలయంలో జరుగగా రాష్ట్ర అధ్యక్షులు మంగళంపల్లి జనార్ధన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు ప్రసంగిస్తూ నేతన్నలు వేసిన వస్త్రాలు సహకార సంఘాల వద్ద నిల్వలు పేరుకుపోయాయని వాటిని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. గత ప్రభుత్వంలా కాకుండా నూతన ప్రభుత్వం సహకార సంఘాల ఎన్నికలు జరిపించాలన్నారు. తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జల్ది రాములు, చేపూరి ధనుంజయ, యల్ యాదగిరి, బిక్షపతి, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గాలివానతో పంట నష్టపోయిన రైతును ఆదుకోవాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** గాలి వానతో, ఈదురు గాలులతో పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి రైతును ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో గురువారం సాయంత్రం గాలివానతో ఎండి శంషుద్దీన్, షబానా రైతు యొక్క దొండకాయ తోట ఈదురు గాలులతో పంట నష్టపోవడం జరిగింది. తెలంగాణ రైతు సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో నష్టపోయిన పంటను సందర్శించి పరిశీలించారు. రైతును పంట ఎంత నష్టపోయారని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం సాయంత్రం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం వల్ల దొండ తోట మొత్తం అపారనష్టం జరిగింది. సంబంధిత అధికారులు దొండ తోటను సందర్శించి పంట నష్టాన్ని అంచనావేసి రైతును అన్ని విధాల ఆదుకోవాలని వ్యవసాయ శాఖను కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య, నాయకులు వేల్పుల పెదరాములు, రాపర్తి రజిత, ముక్కెర గంగరాజు, పులిగిల్ల నాగరాజు, రాపర్తి సోమన్న, వేల్పుల చిన్నరాములు, కాటశ్రీను, పాల్గొన్నారు.

# అదనపు గదులు లేక చెట్ల కింద చదువులు

### వర్షాకాలంలోచెట్ల కింద కూర్చున్న విద్యార్థులు
### మన ఊరి మనబడి ఎంపిక శూన్యం
### అమ్మ ఆదర్శ పాఠశాలకు ఎంపిక లో అన్యాయం

**ప్రజాపక్షం/నిజాంపేట్** : నిజాంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో మన ఊరి మనబడి కింద 85 లక్షలు మంజూరు కాగా ప్రాథమిక పాఠశాల గదులు శిథిల వ్యవస్థలో ఉన్నాయని అదనపు గదుల కొరకై మన ఊరి మనబడి పథకంలో భాగంగా 85 లక్షలు నిధులు మంజూరు కావడం తో ఉన్న కాస్త షెడ్ లను తొలగించడంతో విద్యార్థులు చెట్ల కింద కూర్చునే పరిస్థితి నెలకొంది. ఉన్న గదులను కూలగొట్టి దాదాపు ఆరు నెలలు గడుస్తున్న కాంట్రాక్టర్ మాత్రం కన్నెత్తి చూడడం లేదు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమ్మ ఆదర్శ పాఠశాలలు ఎంపిక చేసి నిధులు మంజూరు చేసి ఆయా గ్రామాలలో పాఠశాలలకు మరమ్మత్తులు కూడా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో నిజాంపేటలోని ప్రాథమిక పాఠశాల కూడా ఎంపిక కాగా పనులు మాత్రం జరగడం లేదు. అటు మన ఊరు మనబడి కి ఇటు అమ్మ ఆదర్శ పాఠశాలకు నోచుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. విద్యార్థులకు చదువుకోవడానికి గదులు లేక చెట్ల కింద కూర్చొని పాటలు నేర్పించాల్సిన పరిస్థితి ఏర్పడిందని. ఇకనైనా అధికారులు స్పందించి పాఠశాలలో అదనపు గదుల కొరకై పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.



## ఆశాలకు నిర్వహించే ఎన్ఐఓఎస్ పరీక్షను రాత పూర్వకంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :**ఆశాలకు నిర్వహించే ఎన్ఐఓఎస్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ పరీక్ష)ను రాత పూర్వకంగా నిర్వహించాలని ఆశా వర్కర్ల యూనియన్ బిఆర్ఎస్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఆశ వర్కర్ల యూనియర్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండారి మంజూలలు డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా డిఎంహెచ్ఓ వెంకటరమణకు వినతిపత్రాన్ని అందించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల క్రితం ఆశా వర్కర్ పని చేయడానికి ఎవరు ముందుకు రాని సమయంలో ఏడవ తరగతి చదువుతే చాలా అని 40 రోజుల ట్రైనింగ్ ఇచ్చి ఆశలను నియామకం చేశారన్నారు. నాటి నుండి నేటి వరకు అన్ని రకాల విదులను నిర్వహిస్తూ వస్తున్నారన్నారు. ఇప్పుడు కొత్తగా కంప్యూటర్ అన్‌లైన్ పరీక్ష నిర్వహిస్తే ఎలా వారికి అవగాహన ఉంటుందని, అన్‌లైన్ కాకుండా పరీక్ష రాత పూర్వకంగా నిర్వహించాలని కోరారు. గత ప్రభుత్వంలో ఆశలకు ఒకటవ తేదిన ఆశ వర్కర్లకు తమ ఖాతాలో పారితోషికాలు పడేవని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతినెల పెండింగ్‌లో ఉంటున్నాయన్నారు. ప్రతి ఆశాకు రూ. 18వేల రూపాయల పారితోషికం ఇస్తానని హామీ ఇచ్చిందని, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నేడు హైదరాబాద్‌లో వైద్య ఆరోగ్యశాఖ కమీషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో ఆశ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కాల్వల లలిత, తడుగుల సంధ్య, మామిడాల రమ, విజయ, అనిత, పాల్గొన్నారు.



## ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓకు వినతి



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ పట్టణంలో అధిక పీసులు వసూలు చేస్తూన్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సంజీవ్, యువజన అధ్యక్షులు దాడిగా నరేష్ శుక్రవారం నర్సాపూర్ మండల విద్యాధికారి బుచ్చా నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా హక్కు చట్టం ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులకు 25 శాతం సీట్లు ఉచితంగా ఇవ్వాలని ఉన్నప్పటికీ ఈ ప్రైవేట్ పాఠశాలల్లో అమలు కావడం లేదన్నారు. ఇప్పటికైనా మండల విద్యాధికారులు ఒకసారి ప్రైవేట్ పాఠశాలలను సందర్శించి పరిశీలించి పేద విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దాడి గా నరేష్ పాల్గొన్నారు.

## జిల్లా ఆస్పత్రిలో మెగా రక్తదాన శిబిరం



**ప్రజాపక్షం/ నర్సంపేట :** ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకోని నర్సంపేట జిల్లా ఆస్పత్రిలో మెగా రక్తదాన శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. జిల్లా ఆస్పత్రిలో నర్సంపేట పట్టణంలోని సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్, నేతాజీ పౌండేషన్ వరంగల్ వారి సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ముఖ్యఅతిథులు జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మనోజ్‌లాల్, సూపరింటెండెంట్ జిల్లా హెడ్‌క్వార్టర్స్ హస్పటల్స్ డాక్టర్ గోపాల్‌లు హాజరై ప్రారంభించారు. శిబిరంలో 30మంది హాజరై రక్తదానం చేశారు. వారికి సర్టిఫికెట్లను అందించారు. ఏఎస్ఆర్ స్వే స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్ 25వ సారి రక్త దానం చేసి , స్వచ్ఛంద సేవకుడు, సోషల్ వర్కర్ మొగిళిచర్ల రాము తొమ్మిదవ సారి రక్తదానాలు చేసి ఆదర్శ నిలిచారు. ఈకార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్ఓ ప్రకాశ్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కిషన్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (సిమ్మర్ రాజు) సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గౌంగళ్ల అశోక్, , యూత్ ఆర్గనూజేషన్ ఉపాధ్యక్షులు తోట రవి, ఫొగ్రాం కోఆర్డినేటర్ అలువాల తేజస్వి, , పాల్గొన్నారు.

## నందిగామలో డ్రైడ్ ఫ్రైడ్ కార్యక్రమం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నందిగామ నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో శుక్రవారం డ్రైడ్ ఫ్రైడ్ కార్యక్రమంలో భాగంగా మండల స్పెషల్ అధికారి ఎం గోవింద్ హాజరైనాడు. కార్యక్రమంలో భాగంగా జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల అలాగే ప్రైమరీ పాఠశాలల బడిబాట కార్యక్రమం పిల్లల హాజరు విధానంపై సమీక్షించడం జరిగింది. గ్రామంలోని కాలనీలలో వర్షాకాలంలో ముందస్తుగా వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు కుటుంబాలలో వినియోగించుకుంటున్న నీళ్లతోటీలలో ఎలాంటి తోక పురుగులు వ్యాపించకుండా జాగ్రత్తలు పడాలని నీళ్లతోటీలను రెండు మూడు రోజులకు ఒకసారి శుభ్రపరుచుకోవాలని కాలనీలలో వర్షాలతో నీళ్లు నిలవకుండా గ్రామంలో జాగ్రత్తలు తీసుకోవాలని చేయడం వల్ల దోమలు ఈగలు వాలకుండా చర్యలు చేపట్టాలన్నారు. మలేరియా లాంటి సీజనల్ వ్యాధులు విషజ్వరాలు రాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హరిఫ్ హుస్సేన్, ఏఈఓ కావేరి అంగన్వాడి టీచర్స్ సీతరామలక్ష్మి, రామలక్ష్మి ఆశ వర్కర్ గోరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మగౌరవ కవాతు విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/వేలేరు :** జులై 7వతేదీన వరంగల్‌లో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపఅధ్యక్షుడు మంద క్రుష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహించే మాదిగల ఆత్మగౌరవ కవాత్‌ను విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ హనుమకొండ జిల్లా కార్యదర్శి బొడ్డు శాంతిసాగర్ పిలుపునిచ్చారు శుక్రవారం వేలేరు మండకేంద్రంలోని ఎంఎస్‌పి మండలఇంచార్జ్ కనుకం రాజయ్య మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅథిధిగా హాజరై మాట్లాడుతూ మాదిగలు ఈరోజు గర్వంగా తలెత్తుకొని కులంపేరును చెప్పుకుంటున్నారంటే అది మంద క్రుష్ణ 30 వసంతాల సుధీర్ఘ పోరాటాల ఫలితమేనని అన్నారు ఈపోరాటాల ఫలితం నేడు గుండెజబ్బుల పిల్లలకు ఆపరేషన్లను చేయడమేకాకుండా అన్ని సామాజిక వర్గాలకు ఆరోగ్యశ్రీ కార్డు తదితర పథకాలు చెందినయంటే అది మంద క్రుష్ణ ఘనతేనని తెలిపారు రాబోయే రోజులలో ఎంఆర్‌పిఎస్ వర్గీకరణను అమలు చేసే వరకు సుధీర్ఘపోరాటాలకోసం వరంగల్‌లో జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాత్తును విజయవంతం చేయాలని కోరారు ఈకార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు రామంచ యేసు.జోగు మల్లయ్య, అక్కల శంకర్, జోగు శంకరయ్య, మోతె రాజు, కొయ్యడ శ్రీనివాస్, మోతె వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మండల ఎంపీపీ జొన్నగోని హరిత సుదర్శన్ అధ్యక్షతన శుక్రవారం నాడు సర్వసభ్య సమావేశాన్ని సాదాసీదాగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరు అప్రమత్తంగా ఉండేందుకు వారికి అవగాహన కల్పించాలని సూచించారు. జెడ్పీటీసీ ముద్దసాని పద్మజారెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం సీజన్లో పారిశుద్ధ్యం నిర్వహణ గ్రామాలలో సక్రమంగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. మిషన్‌భగీరథ నీరు సక్రమంగా అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఎంపీవో హలాం, వైస్ ఎంపీపీ ప్రమీల, ఎంపీటీసీ అర్జుల మధుసూధన్‌రెడ్డి, ఎంపీటీసీలు, అన్ని గ్రామాల కార్యదర్శులు, పాల్గొన్నారు.

# మై ఆటో ఈజ్ సేఫ్: స్టిక్కర్ లేని ఆటోలు తిరగడానికి వీలు లేదు

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః** జిల్లా పోలీస్ కార్యాలయం నుండి వీడియ కాన్ఫరెన్స్ శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అధికారుల కుపలు సూచనలు చేశారు. క్రైమ్ రివ్యు మీటింగ్‌లో బాగంగా ఆయన మాట్లాడుతూ (మై ఆటో ఇజ్ సెప్) స్టిక్కరింగ్ లేని ఆటోలు తిరగడానికి వీలులేదని జిల్లాలో ప్రతి పోలీసు స్టేషన్ పరిదిలో ఉన్న ఆటోకు (మై ఆటో ఇజ్ సెప్) స్టిక్కరింగ్ తప్పని సరిగా వేయించాలని ఎస్ హెచ్. ఓలకుసూచించారు. పెండింగ్ అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్ నాగ్రేవ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులు పరిమిత లిమిట్‌లో ఉండాలని, గ్రేవ్ ,నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టేగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టేగేషన్ చేయ్యాలని ప్రతి కేసులో ప్రత్యేక ప్లాన్ ఆప్ యాక్షన్ ఉండాలని సూచించారు. ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన పూర్తి చేస్తూ నిందితులను న్యాయస్థానం ముందు ప్రవేశా పెట్టాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్



నేరాల గురించి కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ జిల్లా ప్రజలకు అప్రమత్తం చేయాలన్నారు. అత్యాశకు పోయి సోషల్ మీడియాలో వచ్చే అనవసర లింక్స్ ఎపికె పైల్స్ ఓపెన్ చేస సైబర్ మోసగాళ్ల వలలో చిక్కరాదని ఆన్లైన్లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని సూచించారు. జిల్లా ప్రజలకు ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైనట్లతే వెంటనే 1930 , సైబర్ క్రైమ్ పోర్టల్ నందు పిర్యాదు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని రోడ్డు నిర్మాణంలో ఏవైనా సమస్యలుంటే సంబందిత అధికారులు ఆర్‌టీఏ యన్ హెచ్ ఏ ఐ జిల్లా రోడ్డు సేఫ్టీ అదికారులతో చర్చించి ప్రమాదాలు నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. జంతువుల అక్రమ రవాణాకు తావు లేకుండా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా జంతువుల అక్రమ రవాణ చేసినట్లయితే చట్ట రీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్‌ల పట్టివేత..

**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల పరిధిలోని తోటపల్లి గ్రామ శివారులోని మోయతుమ్మెద వాగు నుండి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్‌లను స్థానిక పోలీసులు పట్టుకొని పోలీ స్టేషన్‌కు తరలించారు.అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## విద్యా సదస్సును విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** టిపిటిఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో జరిగే విద్యా సదస్సును విజయవంతం చేయాలని జగదేవ్‌పూర్ మండల శాఖ అధ్యక్షులు నేతి శంకర్, ప్రధాన కార్యదర్శి సత్తయ్య పేర్కొన్నారు. శుక్రవారం జగదేవ్‌పూర్‌లో మానవ వనరుల కేంద్రంలో విద్యా సదస్సు కరపత్రాలను విడుదల చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. ఈ నేల 16న గజ్వేల్‌లోని మహతి ఆడిటోరియంలో టిపిటిఎఫ్ అధికార మాస పత్రిక ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు ప్రకాశ్‌రావు గారి ఉద్యోగ విరమణను పురస్కరించుకోని నిర్వహించే విద్యా సదస్సుకు ఉపాధ్యాయులు, మేధావులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి పలువురు వక్తలు హాజరవుతున్నట్లు వారు తెలిపారు.

## బహిరంగ వేలం ద్వారా రూ.35 లక్షలు ఆదాయం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్ మెజర్ గ్రామ పంచాయతీలో శుక్రవారం పశువుల రహదారి, కూరగాయాల మార్కెట్‌కు బహిరంగా వేలం నిర్వహిఃచారు. డిఎల్‌పిఒ లత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బహిరంగా వేలం పాట ద్వారా పశువుల సంతకు కొనేటి కిషన్ రూ. 29 లక్షలు వేలం ద్వారా కైవసం చేసుకోగా,కూరగాయాల సంతను కొంపల్లి బాలకృష్ణ రూ. 6 లక్షల 16 వేలు వేలంలో కైవసం చేసుకున్నట్లు డిఎల్‌పిఒ ప్రకటించారు.

## కొరియర్ పేరుతో వచ్చే ఫేక్ కాల్స్‌తో అప్రమత్తంగా ఉండాలి..

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** కొరియర్‌ల పేరుతో వచ్చే ఫేక్ కాల్స్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట పోలీస్ కమీషనర్ బి.అనురాధ సూచించారు.శుక్రవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఫెడెక్స్ కొరియర్,ఇతర కొరియర్‌ల పేరుతో సైబర్ నేరగాళ్ళు డ్రగ్స్ ఉన్నాయని,ముంబై నార్కోటిక్ పోలీసులమని యూనిఫాంలో వీడియో కాల్ చేస్తు డబ్బులు పంపించాలని లేనిచో కేసులు నమోదు చేస్తామని బెదిరింపులకు గురి చేస్తారని అన్నారు.వారి బెదిరింపులకు భయపడి ఎవ్వరు కూడ డబ్బులను పంపించి మోసపోకూడదని తెలిపారు.కొరియర్‌ల పేరుతో కాల్స్ వస్తే తక్షనమే జాతీయ హెల్ప్ లైన్ నెం.1930 కు కాల్ చేసి పూర్తి వివరాలను నమోదు చేయాలని సూచించారు.

## సునీతను పరామర్శించిన భద్రాచలం ఎంఎల్ఏ



**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):** తెలంగాణ, ఛత్తీస్‌గడ్ సరిహద్దు ప్రాతంలో గురువారం జరిగిన బాంబ్ బ్లాస్ట్‌లో తీవ్రంగా వెంకటాపురం మండలం చొక్కాల గ్రామానికి చెందిన డర్ర సునీత గాయపడి కాలు కోల్పోయి భద్రాచలంలోని కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న భద్రాచలం ఎంఎల్‌ఏ తెల్లం వెంకట్రావు సునీతను శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట డర్ర దామోదర్, తోట నాని, డర్ర రవి, సన గొండ, పోతురాజు, డర్ర రాంప్రసాద్, దివాకర్, ప్రశాంత్, వెంకటేష్, మలికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

**సునీతకు అండగా నిలిచిన చొక్కాల గ్రామ ప్రజలు**

బాంబ్ బ్లాస్ట్‌లో గాయపడి కాలు సైతం పోగొట్టుకున్న డర్ర సునీతకు విర్‌కెపురం గ్రామ పంచాయతీ పరిధిలోని చొక్కాల గ్రామ ప్రజలు అండగా నిలిచి వాడ బలిజ సేవా సంఘం తరుపున, ఇతరుల సహాయ సహకారాలతో విఆర్ కెపురం యూత్ అందరూ కలిసికట్టుగా చందాలు వేసూలు చేసి నిరుపేద కుటుంబమైన డర్ర సునిత హస్పటల్ ఖర్చుల కొరకు రూ.1లక్ష 20వేలు సునీత భర్త మహేష్‌కు అందించారు.

## సివిల్ పరీక్షలలో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**పజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధిః** గిరిజన సంక్షేమ శాఖ ఆద్వర్యంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీనెస్ పరీక్షలు ప్రిలిమ్స్ మెయిన్స్ ఇంటర్యూలకు రెసిడెన్షియల విధానంలో శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన ఎస్సీ ఎస్టీ బిసి అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎం పిరంగి తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం 3 లక్షలు మించరాదని పేర్కొన్నారు. ఈ నెల 30వ తేదిలోగా http//studycircle.cgg.gov.inవెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 6281766534 అన్ని పని దినాలలో10.00గంటల నుండి సాయంత్రం 5.00 లోపు సంప్రదించాలని తెలిపారు.

## చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధిః** చిన్నారులచే అక్షరాభ్యాసం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేయించారు. పటాన్‌చెరు నియోజకవర్గం పటాన్‌చెరు మండల పరిధిలోని చిట్కుల్ గ్రామములో గల ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సామూహిక అక్షర అభ్యాసం కార్యక్రమాన్ని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి సుప్రజా వెంకట్‌రెడ్డి, ఎంపిటీసీలు, మంజుల శ్రీశైలం, మాదవి, నరేందర్ రెడ్డి, శ్రీశైలం, యాదవ్ మండల విద్యాశాఖ అధికారి రాథోడ్ ,మాజీ సర్పంచ్ చిన్న రాములు ,మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి పాఠశాల సిబ్బంది సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యాభోదనలపై కార్యక్రమాలు నిర్వహించాలి

**ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధిః** జిల్లాలోని విద్యార్థులకు హృదయ ఆధారిత విద్యాభోదన నైపుణ్యాలు విలువలపై ప్రాజెక్టు నిపుణ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు విద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కంది మండలంలోని కంది, కాశీపూర్ చెర్లగూడెం, గ్రామముల్లో బడి బాట సామూహిక అక్షరాభ్యాత కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు విద్యాధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని కేజీబీవి విద్యార్థులకుహృదయ ఆధారిత విద్యాబోదన నైపుణ్యాలు విలువలపై ప్రాజెక్ట్ నిపుణ వంటి కార్యక్రమాలు వారం రోజుల పాటు నిర్వహించాలని విద్యాధికారులనుఆదేశించారు. సంగారెడ్డి లోని 17 కేజీబీవి 90 మంది టీచర్లు 90 మంది విద్యార్థులు ఈ ట్రైనింగ్‌కు ఏర్పాటు చేయాలని శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిపికెట్స్ ప్రధాన చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎం .వెంకటేశం కెబిజివి ఇంచార్జీ సుప్రియ ఆర్పీ వెంకటేశం ఆర్గనైజర్ కో ఆర్డినేటర్ మల్లెల రామకృ ష్ణ ప్రోగ్రాం టైనర్ సంగీత భాస్కర్ పాల్గొన్నారు.



## జనుము,జీలుగుల వల్ల అధిక లాభాలు

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండలం పరిధిలోని నస్కల్ గ్రామములో శుక్రవారం రోజున వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్ గ్రామంలోని గుమ్మల రామస్వామి పొలాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఈఓ గణేష్ మాట్లాడుతూ, వర్షాకాల సమయంలో రైతుల పొలాలలో జనుము జీలుగు పెసర పంట వేయడం పంట దిగుబడి పెరుగుతుందని అన్నారు. ప్రతి రైతు జనుము, జీలుగు పచ్చిరొట్ట విత్తనాలను ఉపయోగించుకోవాలి వీటి వాడకం వల్ల భూమి బలంగా తయారవుతుందని పచ్చి రొట్టె ఎరువుగా తయారవుతుందన్నారు. ఈ జనుము పంట పూత దశలో వచ్చిన తర్వాత రోటవేటర్తో దున్నాలి దున్నిన తర్వాత సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ దుక్కిలో వేయడం ద్వారా మొక్కలకు పచ్చి రొట్టె ఎరువుగా తయారవుతుంది. దీని ద్వారా సూక్ష్మ పోషకాలు అందడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మల రామస్వామి సురేష్పాల్గొన్నారు.



## భూస్వాముల నుండి చెరువు శిఖం భూమిని కాపాడాలి

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** భూస్వాముల నుండి చెరువు శిఖం భూమిని కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జవహర్‌నగర్ రైతులు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తుమ్మల వెంకట్‌రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ జవహర్‌నగర్‌కు ఎన్‌హెచ్ 163 జాతీయ రహదారి ప్రక్కన గల గడికుంట చెరువు నిర్మాణం గత 25 సంవత్సరాల క్రితం ప్రభుత్వం చేపట్టి దాదాపు 39 ఎకరాల 30 గుంటలకు రైతులకు నష్టపరిహారం ఇచ్చింది. ఈ మధ్యకాలంలో నష్టపరిహారం పొందిన ఆ గ్రామ భూస్వామి లేతాకుల రఘుపతి రెడ్డి గత రెండు సంవత్సరాల నుండి కొంత మంది భూ బకాసురులతో మిలాకత్ అయ్యి నాలుగెకరాల శిఖం భూమిని అక్రమ పట్టా చేసుకొని తిరిగి భూమి మీదకి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేందర్, బానోతు



వీరన్న, శ్రీను, ప్రభుదాసు, కొండే కొమురయ్య, రవీందర్‌రెడ్డి, కంచనపెల్లి నాగరాజు, బెల్లంకి రాజు, పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/కొండాపూర్:** పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని కొండాపూర్ ఎంపిడిఓ జ్యోతి తెలిపారు. మండలంలో పలు గ్రామాల్లో శుక్రవారం నాడు ఎంపిడిఓ జ్యోతి లక్ష్మి పర్యటించి పారిశుద్ధ్యం ,నర్సరీలను మిషన్ భగీరథ హౌస్ హోల్డ్ సర్వేలను పరిశీలించారు. గ్రామాల్లో పారివుద్ధ నిర్వహణ సక్రమంగా ఉండాలని నర్సిరీ లలో మొక్కల పెంపకంపై తగుజాగ్రత్తలుతీసుకోవాలన్నారు.